

## చిన్న అనంతగిరి శివాలయంలో లలిత త్రిపుర సుందరి అవతారంలో కొలువు దీరిన దుర్గామాత

**రాజేంద్రనగర్, అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆదివారం మహిళా భక్తులు అమ్మవారిని లలిత త్రిపుర సుందరి గా అలంకరించి నాలుగో రోజు లలిత పారాయణం కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం కోశాధికారి హరినాథ్, మహిళా కార్యకర్తలు రాజేశ్వరి, కళావతి, మనోరమ ,హైమావతి, త్రివేణి, మాలతి, లలిత, సుమలత, మనీ, శైలజ ,పావని, కాంచన ,అమృత, లక్ష్మి, జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ అభివృద్ధి ప్రదాత ప్రకాష్ గౌడ్

**- మేకల వెంకటేష్ ముదిరాజ్**



**శంషాబాద్,అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** శంషాబాద్‌ను అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు దక్కుతుందని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. శంషాబాద్ పుర పాలక సంఘం నూతన కార్యాలయ భవ నాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రకాష్ గౌడ్‌ను కలిసి సన్మానించారు. దాదాపు 6 కోట్ల రూపాయలతో పురపాలక సంఘం నూతన భవనాన్ని నిర్మించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలలో దాదాపు 50 కోట్ల రూపాయలతో శంషాబాద్ పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. నూతన భవన నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత ప్రకాష్ గౌడ్‌కి దక్కుతుందని మేఘాల వెంకటేష్ ముదిరాజ్ ప్రశంసించారు. నియోజకవర్గంలో నిస్వార్థంగా అభివృద్ధి పనులు చేపట్టినందునే ప్రజలు వరుసగా నాలుగవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు.

## సుల్తాన్‌పల్లి గ్రామ మైనారిటీ ఈద్‌గా రోడ్ సమస్యను పరిష్కరించాలి

**శంషాబాద్,అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఈద్గా రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మెమోరాండం అందజేశారు. సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారు ఆధ్వర్యంలో మైనార్టీలు ఆదివారం



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇదిగా రోడ్డు సమస్యను పరిష్కరించడంతోపాటు సీసీ రోడ్ కొరకు 5 లక్షలు నిధులు మంజూరు చేయాలనీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ను కోరారు.

ఈ కార్యక్రమంలో నర్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వెంకటేష్ గౌడ్ ,ఎలగని ప్రభాకర్ గౌడ్, సిద్దిఖ్ , మల్లికార్జున్, మైలారం రాజు , పాండు రంగారెడ్డి , శివ గౌడ్ , భీష్మ గౌడ్, అఫ్రోజ్, షబ్బీర్ ,ఇక్బాల్, హబీబ్, బషీర్ , ఖాదిర్ , ఫిరోజ్ ,ఇమ్రాన్ ,అఫ్రోజ్ ,సయీద్, తాజుద్దీన్, ఖాదర్, షాన్, తదిరులు పాల్గొన్నారు.



శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారు

## శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మ వారిగా...

**రాజేంద్రనగర్, అక్టోబరు6(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హరి క్షేత్రం)లో శ్రీ దేవీ శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం శ్రీ అన్నపూర్ణా దేవి అమ్మ వారిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంతాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హరి హర క్షేత్రంలో శ్రీ అన్నపూర్ణ దేవీ అమ్మ వారిని దర్శించుకుంటున్న భక్తులు





మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న కొత్తకోట మండలం నాయకులు, మైసిగండి వారికి మొక్కు తీర్చుకున్న ట్రావెల్స్ అధినేత బిజ్జుల బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు

## మైసిగండి అమ్మవారికి మొక్కు తీర్చుకున్న ట్రావెల్స్ అధినేత బిజ్జుల బుచ్చిరెడ్డి


**కొత్తకోట, అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన బిజ్జుల బుచ్చారెడ్డి ఆమనగల్ మండలం మైసిగండిలో అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. ఆదివారం పామాపురం గ్రామానికి చెందిన బి బుచ్చారెడ్డి హైదరాబాద్ నగరంలో స్థిరపడి ట్రావెల్స్ వ్యాపారం నిర్వహిస్తూ అభివృద్ధి చెందడంతో మైసిగండి అమ్మవారి ఆశీస్సులతో మరింత అభివృద్ధి చెందాలని మైసమ్మ ను బుచ్చారెడ్డి కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. బుచ్చారెడ్డి నిర్వహించిన మైసిగండి మైసమ్మ పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బి ఉమామహేశ్వర్ రెడ్డి, మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ మూలమల్ల గోపాల్ రెడ్డి, మిత్రులు ప్రధానోపాధ్యాయులు ఏవి దినేష్ కుమార్, ఎం దామోదర్ రెడ్డిలు పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డితో బాల్యమిత్రులు

## శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

**దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**




**అలంపూర్, అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానములో శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి , వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి,ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలకు మంగళ వాయిద్యాలు, ఆలయ సంప్రదాయాల ప్రకారం సాధారంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.... దర్శనంతరం తీర్థ ప్రసాదాలు, దైవ ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేశారు.
వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఐకాన్ లెజెండ్ అవార్డు గ్రహీత మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డిని సన్మానిస్తున్న వడ్డేపల్లి మండల మాజీ జెడ్పిటిసి ఎన్ శ్రీనివాసులు



మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డిని సన్మానిస్తున్న ఎర్రవల్లి మండలం షేక్‌పల్లి సర్పంచ్ గంగిరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు ఎన్ లక్ష్మీరెడ్డి



మాజీ ఎమ్మెల్యే బాపిరెడ్డిని ఊరేగింపుగా తీసుకువెళ్తున్న మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

## ఐకాన్ లెజెండ్ అవార్డు గ్రహీత మాజీ శాసనసభ్యుడు పాపిరెడ్డిని సన్మానించిన జిల్లా నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** ఐకాన్ లెజెండ్ అవార్డు గ్రహీత రాయచూరు మున్నూరు కాపు సమాజం ముంగారు ఉత్సవాల రాయబారి, మాజీ శాసన సభ్యుడు ఎ.పాపిరెడ్డి సన్మాన కార్యక్రమం రాయచూరు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లం నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.బసవరాజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కృష్ణమూర్తి, అధ్యక్షతన ఆదివారం రాయచూరులోని శ్రీవీరాంజనేయ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి రాయచూరు ఎమ్మెల్యే శివరాజ్ పటేల్, గద్వాల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు, వడ్డేపల్లి లక్ష్మీ రెడ్డి, జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జి. రవీందర్ రెడ్డి, తదితరులు హాజరై అవార్డు గ్రహీతను సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 22న సికింద్రాబాద్‌లో జరిగిన దక్షిణ భారత మున్నూరు కాపు సమాజం లీడర్ గ్లోబల్ సమ్మిట్‌లో పాపిరెడ్డి ని ఐకాన్ లెజెండ్ అవార్డు సన్మానించడం సంతోషమన్నారు.

మున్నూరు కాపు సమాజానికి పాపిరెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు.

ఏరువాక పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం సమాజానికి వన్నె తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి ఆదర్శంగా తీసుకుని మున్నూరు కాపు సమాజం కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచూరు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లం నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.బసవ రాజారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య

**అలంపూర్, అక్టోబర్ 6(నమస్తే ఉదయం):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వివరాల ప్రకారం...
దేవిశరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా శ్రీజోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల దర్శనానికి వెళ్లిన నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డితో కలిసి మాజీ జిల్లా చైర్ పర్సన్ సరిత, గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య వెళ్లారు. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణంలో తిరుపతయ్య అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆంబులెన్స్‌లో అలంపూర్ ఆసుపత్రి కి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు.

సొమ్మ సిల్లీ పడిపోయిన కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య



